క్లుప్తంగా

అన్ని మతాలకు ప్రాధాన్యం

హన్మకొండ: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని మతాలకు సమగౌరవం ఇస్తూ మతాలకు అతీతంగా సంక్షేమ పాలన సాగిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హనుమకొండ 9వ డివిజన్‌లోని కాకతీయ కాలనీలో రూ.40లక్షల వ్యయంతో సిక్కు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కార్పొరేటర్ చీకటి శారద, తెలంగాణ మైనారిటీ కమిషన్ సభ్యుడు దర్శన్‌సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్, మహ్మద్ నయీమొద్దీన్ పాల్గొన్నారు.

నేడు సంకటహర చతుర్థి

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో సోమవారం సంకటహర చతుర్థి పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు రాధాకృష్ణ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. పండితులు, అర్చకుల పర్యవేక్షణలో స్వామి వారికి విభూదితో అభిషేకం, పూజలు జరిపించినట్లు వివరించారు.

శ్రీనాథాచార్యులుకు డాక్టరేట్



హన్మకొండ / హసన్‌పర్తి: అర్చక, పౌరోహిత్యం రంగాల్లో విశేష కృషి చేస్తున్న ఆరుట్ల శ్రీనాథాచార్యులుకు విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ.. గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. హనుమకొండలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో హైదరాబాద్‌కు చెందిన విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో వైదిక జ్యోతిష్య సమ్మేళనం ఆదివారం జరిగింది. హసన్‌పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన ఆరుట్ల శ్రీనాథాచార్యులకు భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు పొడిచెట్టి సీతారామానుజ చార్యులు చేతుల మీదుగా అర్చక రత్న, దైవజ్ఞ రత్న బిరుదులతో పాటు డాక్టరేట్ ప్రదానం చేశారు.

బాలికల ఉన్నత పాఠశాలలకు వారిని బదిలీ చేయొద్దు

విద్యారణ్యపురి: హనుమకొండ జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాలలకు 50ఏళ్ల లోపు ఉన్న పురుష ఉపాధ్యాయులను బదిలీ చేయవద్దని టీయూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు దామెర భిక్షపతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి లింగారావు కోరారు. ఈమేరకు డీఈఓ ఎండీ.అబ్దుల్‌హైకి ఆదివారం వినతిపత్రం అందజేశారు.

రక్తదానం.. ప్రాణదానం

హన్మకొండ కల్చరల్: రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని హనుమకొండ రెడ్ క్రాస్ వైస్‌చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ కోరారు. జాతీయ స్వచ్ఛంద రక్త దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ సుబేదారి రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్‌లో వరంగల్ అహ్మదీయ ముస్లిం యూత్, యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా పాలక వర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, యూత్ ముహమ్మద్ అమ్మద్‌పాషా, ముస్లిం కమ్యూనిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ లతీఫ్‌షరీఫ్, వరంగల్ అధ్యక్షుడు మహమ్మద్ సలీం, యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్‌కుమార్, కన్నె రాజు, గుల్లెపల్లి శివకుమార్ పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి

కాజీపేట: ప్రభుత్వ ఆస్పత్రుల్లో రక్త నిల్వలు గణనీయంగా తగ్గిపోయిన క్రమంలో యువత స్వచ్ఛంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తులను కాపాడాలని అఫ్జల్ బియాబాని దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా పిలుపునిచ్చారు. మహ్మద్ ప్రవక్త జయంతి వేడుకలను పురస్కరించుకుని కాజీపేట జమా మసీదు ఆవరణలో పీస్ కమిటీ, జూబ్లీ యూత్ అసోసియేషన్లు సంయుక్తంగా చేపట్టిన రక్తదాన శిబిరంలో 75 మంది రక్తదానం చేయగా వారికి పత్రాలు అందించారు. కార్యక్రమంలో సీఐ సార్ల రాజు, మత గురువు షేక్ మహబూబ్ రెహమాన్, పీస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సర్వర్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రంజిత్ కుమార్, దువ్వ కనకరాజ్, ముస్లిం మత పెద్దలు ఎండీ.సోని, మహమూద్, రసూల్ పాల్గొన్నారు.

మోరీ పనులు నిలిపేయడం సరికాదు



రామన్నపేట: నిరుపేదలు నివసిస్తున్న రామన్నపేట రఘునాథ్‌కాలనీలో పెద్ద మోరీ పైకప్పు నిర్మాణ పనులను నిలిపివేయడం సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగరపు బాబు అన్నారు. రామన్నపేట జోన్ కమిటీ ఆధ్వర్యంలో 29వ డివిజన్ రఘునాథ్ కాలనీలో నిలిచిపోయిన పెద్ద మోరీ పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వత నిర్మాణ పనులను నిలిపివేసి తాత్కాలిక ఇనుప కంచె వేయడం శోచనీయమని అన్నారు. కార్యక్రమంలో అరూరి కుమార్, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా ఆదివారం పరిసరాల పరిశుభ్రతకు పలువురు నడుం బిగించారు. ఈ సందర్భంగా జనావాసాల్లోని పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. పార్కులు, రోడ్లను శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. - సాక్షి నెట్‌వర్క్



వరంగల్ రైల్వే స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న అధికారులు, సిబ్బంది



కాజీపేట జంక్షన్‌లో శ్రమదానం చేస్తున్న రైల్వే విభాగం అధికారులు, కార్మికులు



దేశాయిపేట సీకేఎం కళాశాలలో మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ కేడెట్లు



వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణను శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ ఇమ్మడి లోహిత, సఖి సెంటర్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు



శిల్పాల ప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న టీఎస్‌టీడీసీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు, ఎన్‌సీసీ కేడెట్లు



హసన్‌పర్తి: స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారి సాంబశివరావు



54వ డివిజన్‌లో రోడ్డును శుభ్రం చేస్తున్న పలు రాజకీయ పార్టీల నాయకులు



మడికొండ మెట్టుగుట్ట ప్రాంతంలో ప్రకృతి వైద్యశాలలో శ్రమదానం చేస్తున్న చిన్నారులు



కాజీపేట ప్రశాంత్ నగర్ ఫేజ్ -3కాలనీలో శ్రమదానం చేస్తున్న మహిళలు



పబ్లిక్ గార్డెన్‌లో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రీజనల్ కార్యాలయం వరంగల్ ఆధ్వర్యంలో..



హసన్‌పర్తి: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ తీస్తున్న గురుకుల విద్యార్థినులు

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

వరంగల్: మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఏనుమాముల 14వ డివిజన్ శుభం గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన పలు మహిళా సంఘాల వార్షికోత్సవాల మహాసభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని 14వ డివిజన్ సుందరయ్య నగర్‌లో ముస్లింల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమన్వయ కోఆర్డినేటర్ లలితాయాదవ్, కార్పొరేటర్ సులోచన, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి

కరీమాబాద్: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 43వ డివిజన్ మామునూరు, తిమ్మాపూర్, జక్కలొద్దితోపాటు పలు కాలనీల్లో రూ.3 కోట్ల 11 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాలు, కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదురు అరుణతోపాటు నాయకులు పాల్గొన్నారు.



కరీమాబాద్: తిమ్మాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

అభయ హస్తంతో అధికారంలోకి వస్తాం



సోమిడిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయిని

కాజీపేట: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ఆరు గ్యారంటీ అభయ హస్తం అమలుతో రానున్న ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట మండలం సోమిడి గ్రామంలో బొడ్రాయి, గ్రామ దేవతలకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి అభయ హస్తం కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను మరచిపోయి స్వప్రయోజనాల కోసం పని చేస్తున్న నాయకులకు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఎండీ.అంకూస్, పీ.ఆంజనేయులు, బుర్ర బాబురావు, ఎన్.లలిత, ఎంపీ.సమత, ఇప్ప శ్రీకాంత్, భరత్, సుంచు సుధాకర్ పాల్గొన్నారు.

దర్గాలో గ్యారంటీ కార్డుల పంపిణీ

కాజీపేట రూరల్: 48వ డివిజన్ దర్గాలో ఆరు గ్యారంటీ అభయ హస్తం కార్డులను నాయిని రాజేందర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. నాయకులు దీపక్‌రెడ్డి, సింగారపు రవిప్రసాద్, మోడెం శ్రీధర్‌గౌడ్, అమర్, మట్టాడ కుమార్, ఇంతియాజ్, ఎల్.రవి, ఎల్.శ్రీనివాస్, ఎం.వేణు, మహిళలు పాల్గొన్నారు.

'మున్నూరుకాపుల బలగం' సమ్మేళనం

హన్మకొండ అర్బన్: హనుమకొండ జిల్లా మున్నూరుకాపు కమిటీ ఆధ్వర్యంలో మున్నూరుకాపుల బలగం ఆత్మీయ సమ్మేళనాన్ని హంటర్‌రోడ్డులోని విష్ణుప్రియ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల నుంచి వేల సంఖ్యలో మున్నూరుకాపు కులస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐకమత్యంతో ఉంటూ రాజకీయ, ఆర్థికంగా మున్నూరు కులస్తులు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, నాయిని రాజేందర్‌రెడ్డి, బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్, మున్నూరుకాపు సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొత్త దశరథం, గౌరవ సలహాదారులు కోరబోయిన సాంబయ్య, బిన్ని లక్ష్మణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పలువురు నేతలు

పద్మశాలి ఉద్యోగుల అభినందన సభ



ఉత్తమ ఉద్యోగులను సన్మానిస్తున్న నాయికులు

వరంగల్: స్వాతంత్ర్య దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డు పొందిన సుమారు 25 మంది పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభను హంటర్‌రోడ్డులోని బీసీ నేత హాస్టల్‌లో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి ఉత్తమ ఉద్యోగులను అధ్యక్షుడు కోడం రవిప్రకాష్, జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి మేన శ్రీను సన్మానించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం ధర్మదేవ్, అసోసియేషన్ అధ్యక్షుడు కుసుమ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బింగి సురేష్, చేరాల మురళీకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ రాజకుమార్, ఆడెపు మల్లికార్జున్, రాజమౌళి, పిట్ట ఉమాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిందం లింగమూర్తి, గుర్రపు రాజమౌళి, కుచన రాజు, దేవులపల్లి సాయిరాజ్, సిరిమల్ల లింగమూర్తి, రమాకాంత్, తిరుపతయ్య, క్యాతం ఆనంద్ పాల్గొన్నారు.

వీసీ, రిజిస్ట్రార్ చర్చకు రావాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని, తమ వద్ద ఆ ఆధారాలున్నాయని, ఈక్రమంలో వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు బహిరంగ చర్చకు రావాలని కేయూ విద్యార్థి జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ మంద వీరస్వామి సవాల్ విసిరారు. పీహెచ్‌డీ అడ్మిషన్లు సక్రమంగా జరగలేదని, న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన విద్యార్థులపై కేసు పెట్టించి టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కొట్టించిన వీసీ, రిజిస్ట్రార్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి జేఏసీ చేస్తున్న దీక్షలు ఆదివారం 26వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో జేఏసీ నాయకులు అంబాల కిరణ్, మాచర్ల రాంబాబు, బొట్ల మనోహర్, ఆరెగంటి నాగరాజు, అంకిల్ల శంకర్, ఎండీ.పాషా, నిమ్మల రాజేష్, నాగరాజు, రమేష్, విజయ్, భార్గవ్, ప్రశాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు లెక్చరర్ల ధర్నా

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1,445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ విశ్వవిద్యాలయంలోని కాంట్రాక్ట్ అధ్యాపకులు యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట చేపట్టిన దీక్షలు ఆదివారం ఏడవ రోజుకు చేరాయి. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్, అసోసియేషన్ మధుకర్ రావు, జరుపుల చందులాల్, చీకటి శ్రీనివాస్, దామెర భిక్షపతి, మంజుల, డాక్టర్ కల్పన, రాజన్‌బాబు, డాక్టర్ దేవేందర్, ప్రసన్నరాణి, డాక్టర్ అనిల్ కుమార్, ఆర్‌డీ.ప్రసాద్ చంద్రశేఖర్, మధుశ్రీ పాల్గొన్నారు.

వర్ధన్నపేటపై గులాబీ జెండా

హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గంపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార రథాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి కార్యకర్తలు వివరించాలని శ్రీధర్ కోరారు.

సంక్షిప్తంగా

పాత పింఛన్ స్కీమే కావాలి

కాజీపేట రూరల్: కొత్త పింఛన్ వద్దు.. పాత పింఛన్ స్కీమే కావాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆదివారం చేపట్టిన ర్యాలీలో కాజీపేట జంక్షన్ క్యారియజ్ అండ్ వ్యాగన్ డిపార్ట్‌మెంట్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. కాజీపేట జంక్షన్ నుంచి ఎస్.వీరస్వామి, అనిల్‌కుమార్, రాజేందర్, విజయ్‌కుమార్, రాకేష్, తదితరులు ఢిల్లీకి తరలివెళ్లారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మడికొండ: 64వ డివిజన్ పరిధిలోని వెస్ట్ సిటీలో లయన్స్ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాంగోపాల్‌రెడ్డి, నర్సింహరెడ్డి, లక్ష్మిబాయి, శ్రీలత, శ్రీవాణి, పాల్గొన్నారు.

నేత్రాలను సంరక్షించుకోవాలి

ఖిలా వరంగల్: ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తమ నేత్రాలను సంరక్షించుకోవాలని ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకుమార్ సూచించారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ఏకశిలానగర్‌లో ఓరుగల్లు ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేత్ర పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో కొత్తపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీటీఏతో వారికి ఎలాంటి సంబంధం లేదు

కాశిబుగ్గ: ఇటీవల కొంతమంది వ్యక్తులు ఓ సమావేశం ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నికైందని పేపరులో ప్రకటనలు ఇచ్చారని, వారికి జీటీఏకు ఏ సంబంధం లేదని జీటీఏ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి ప్రకాశ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జీటీఏ పేరుతో ఒకే ఒక సంఘం ఉందని, దానికి రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మచారి, గౌరవ అధ్యక్షుడు విశ్వనాథం గుప్తా, ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, కోశాధికారి సైదులు అని పేర్కొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల వద్ద సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ విజయశ్రీ ప్రారంభించారు. గ్రేటర్ మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి రూ.40 లక్షల వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు నీరటి సాయిరాజ్, టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలీ, కాంగ్రెస్ నాయకులు సత్యవరం మధుకర్, బుర్ర హరి, బర్ల సరోజన, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

48వ డివిజన్ బీఆర్ఎస్వీ కార్యవర్గం

కాజీపేట రూరల్: కాజీపేట 48వ డివిజన్ బీఆర్ఎస్వీ నూతన కార్యవర్గాన్ని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ బైరపాక ప్రశాంత్, బీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ చారి, బీఆర్ఎస్ నాయకులు మాలకుమ్మరి పరశురాములు, డివిజన్ అధ్యక్షుడు హరినాథ్ ఆధ్వర్యంలో ఆదివారం నియమించారు. డివిజన్ బీఆర్ఎస్వీ ప్రెసిడెంట్‌గా జనగాం రాజేష్, వైస్ ప్రెసిడెంట్లుగా గిరిధర్, తాళ్ల రాజేందర్, జన్ను నాగేష్, జనరల్ సెక్రటరీగా మోడెం వేణు, సోషల్ మీడియా కన్వీనర్‌గా వంశీ నియామకం అయ్యారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

హన్మకొండ కల్చరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని వరంగల్ తపాలా శాఖ పర్యవేక్షకుడు నర్సింహస్వామి అన్నారు.

వైద్య రంగానికి జీఓ 142 గొడ్డలిపెట్టు



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

హన్మకొండ అర్బన్: వైద్య ఆరోగ్య ఉద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు, వైద్య ఆరోగ్య రంగానికే గొడ్డలిపెట్టు లాంటి జీఓ 142ను వెంటనే రద్దు చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ వైద్యులు, పారామెడికల్ ఉద్యోగులు యూనియన్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. జీఓ 142 రద్దు పోరాట రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అసోసియేషన్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సభ్యులు ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ యాకుబ్‌పాషా, నర్సంపేట, వర్ధన్నపేట, జయశంకర్ భూపాలపల్లి డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ ప్రకాశ్, గోపాల్ రావు, కొమురయ్య, నెహ్రూచంద్, యాదనాయక్, మాధవరెడ్డి, ఆశోక్‌రెడ్డి, ప్రభాకర్, పురుషోత్తం, రాజు, రవీందర్‌రావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులపై వివక్ష



ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

హన్మకొండ: మధ్యాహ్న భోజన కార్మికులపై వివక్ష తగదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట భిక్షపతి అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద నిరవధిక సమ్మె చేస్తున్నారు. శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి మాట్లాడారు. పాఠశాల విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్న కార్మికులకు నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో నిత్యావసరాల కొనుగోలుకు చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే పారితోషికాన్ని రూ.3 వేలకు పెంచాలని సూచించారు. ఉచితంగా వంట గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ధర్మల వీరన్న, మద్దెల మల్లేష్, శంకర్, ఐలయ్య, రాజేందర్, గడ్డం లలిత, సువర్ణ పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా

విద్యారణ్యపురి: మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలోని డీఈఓ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు ఆదివారం ధర్నా చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ హనుమకొండ జిల్లా శ్రామిక మహిళా నాయకురాలు సీఐటీయూ జిల్లా నాయకురాలు, నిడిగొండ రజిత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని 'ఆశ'ల నిరసన



నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

హన్మకొండ: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న ఆశ కార్మికులు.. కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద వారు ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. దీక్షలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వారికి నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సీహెచ్.శ్రీవాణి, ఎస్.సుభాషిని, డీ.కరుణలత, సింగారపు రమ, జక్కు స్వరూప, ఎం.రాజ్యలక్ష్మి, శోభ, లీల, ఎల్లవ్వ, శారద, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి తహసీల్ ఎదుట..

హసన్‌పర్తి: ఆశవర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని హసన్‌పర్తి తహసీల్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఆశ వర్కర్ల దీక్ష శిబిరాన్ని రావు పద్మ ఆదివారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కార్పొరేటర్ శివకుమార్, బీజేపీ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యామ్, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి సుమన్, కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



పింగిళి కళాశాల పూర్వ విద్యార్థినులు

ఖిలా వరంగల్: మధ్యకోటలోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984 -85లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి గురువులు అచ్చ అయిలయ్య, నారాయణరెడ్డి, ప్రస్తుత హెచ్ఎం ప్రసాద్, శైలేంద్రకుమార్‌ను సన్మానించారు. గడ్డం రమేష్, బజ్జూరి ప్రభాకర్, పాలకుర్తి మహేందర్, బిల్లా రమేష్ ఆధ్వర్యంలో జరిగిన సమ్మేళనంలో దుంపేటి వెంకట్రాజం, బైరి స్వామి, బిల్ల రమేష్, పోశాల శ్రీనివాస్, పిట్ట హరినాథ్, పొన్నం కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పింగిళి పూర్వ విద్యార్థినుల సమ్మేళనం

హన్మకొండ అర్బన్: హనుమకొండ ప్రభుత్వ పింగిళి మహిళా డిగ్రీ కళాశాలలో 1996 -99లో బీఎస్సీ (బీజెడ్‌సీ) డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం కళాశాలలో ఆదివారం జరిగింది. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్యామల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థినులు పాల్గొని నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

చెస్‌తో మేధో సంపత్తి పెంపు

హన్మకొండ: చదరంగంతో పిల్లల్లో మేధో సంపత్తి పెంపొందుతుందని శాప్ మాజీ డైరెక్టర్ రాజనాల శ్రీహరి అన్నారు. హనుమకొండ ములుగురోడ్డు సమీపంలోని శరణ్య గార్డెన్‌లో తెలంగాణ చెస్ అసోసియేషన్ సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్బిటర్లు అనిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.